| | | | |
|---|---|---|---|
| Published Date: | 16 Jul 2025 | Publication: | Mana Telangana (Telugu) [Hyderabad] |
| Journalist: | Bureau | Page No: | 13 |
| Circulation: | 25,000 | | |


# హైదరాబాద్ నుంచి రూ.310 కోట్లు టాటా ఫండ్‌లో పెట్టుబడి

**న్యూఢిల్లీ :** మార్కెట్‌లో అస్థిత పరిస్థితుల నేపథ్యంలో పెట్టుబడిదారులకు తక్కువ రిస్కుతో కూడిన అర్బిట్రాజ్ ఫండ్లు ఆకర్షణీయంగా మారాయి. క్యాష్, ఫ్యూచర్స్ మార్కెట్ల మధ్య ధర వ్యత్యాసాన్ని ఉపయోగించుకుంటూ ఈ ఫండ్లు నిలకడగా రాబడులు ఇస్తాయి. ఏప్రిల్ నుండి జూన్ 2025 మధ్య టాటా అర్బిట్రాజ్ ఫండ్‌కు దేశవ్యాప్తంగా రూ. 5,217 కోట్లు వచ్చాయి. దీనిలో హైదరాబాద్ నుంచే రూ. 310 కోట్లు ఇన్వెస్ట్ చేయడం విశేషం. ఈ ఫండ్ ఎయుఎం జూన్ 30 నాటికి రూ. 14,274 కోట్లకు చేరింది. రిజర్వ్ బ్యాంక్ వడ్డీ రేట్లు తగ్గించడం, పన్ను ప్రయోజనాలు, మార్కెట్ అనిశ్చితి వంటి వాటి కారణంగా అర్బిట్రాజ్ ఫండ్లకు డిమాండ్ పెరిగింది.